బ్రిటిషువారి కపట నాటకం —3 వ. పేజీ
నిమ్నజాతుల ఫెడరేషన్ మహాసభ వివరాలు —4-వ పేజీ

ఆంధ్రపత్రిక.

316408

The Andhra Patrika, Madras. } Regd. No: 1118. Vol 32. FRIDAY, 8th June, 1945. No. 57. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

చైనాసేనల విజయం —2-వ పేజీ
చేనేత సంఘాలు: కమ్యూనిస్టులబహిష్కారం —3-వ పేజీ

హిందువులకు, ముస్లిములకు సమానస్థానాలతో కొత్త కార్యవర్గం

వేవెల్ కొత్తప్రతిపాదనలరహస్యం

సిక్కులకు, షెడ్యూల్డ్ జాతులకు చెరొకస్థానం ఏర్పాటు

ప్రత్యేకకమిటీద్వారా కార్యవర్గసభ్యుల ఎన్నిక: కాంగ్రెసును చీలదీయడానికి ఎత్తుమానం?

గాంధి, జిన్నాలకు ప్రభుత్వ ఆహ్వానాలు: బ్రిటిషువోటర్లను మభ్యపరచడానికి పన్నాగం?

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

న్యూఢిల్లీ, జూన్ 6:

భారతదేశ రాజకీయ స్తంభనా పరిష్కారానికి వైస్రాయి వేవెల్ తెచ్చిన పథకమేమిటో ఈ ఉదయం బయటపడింది. ఈ పథకంలోని వివరాలను తెలుసుకున్న మీదట ఇక్కడ చాలామంది ఇది జిన్నా, భూలాభాయి గార్లకు విజయమేనని భావిస్తున్నారు. ఎందువల్లనంటే, భూలాభాయి దేశాయిగారు ఇదివరలో చేసిన సూచనను బ్రిటిష్ ప్రభుత్వంవారు ఆమోదించినట్లే వేవెల్ ప్రతిపాదనలవల్ల స్పష్టపడుతున్నది.

కేంద్రకార్యవర్గంలో నూటికి 40 స్థానాలు హిందువులకు, మరొక 40 స్థానాలు మహమ్మదీయులకు, మిగతా 20 స్థానాలు మిగిలిన అల్పసంఖ్యాకులకు ఇవ్వాలన్నది భూలాభాయిగారి సూచన. ప్రస్తుతం వేవెల్ చేసిన ప్రతిపాదనల ననుసరించి వైస్రాయి కార్యవర్గంలో హిందువులందరి తరఫున ఐదుగురు సభ్యులు, మహమ్మదీయుల తరఫున ఐదుగురు సభ్యులు, షెడ్యూల్డ్ జాతుల తరఫున ఒకసభ్యుడు సిక్కుల తరఫున ఒకసభ్యుడు వుంటారు. భారత సర్వసేనాని యుద్ధశాఖాసభ్యుడుగా పనిచేస్తుంటాడు.

"వీటో" అధికారం తొలగదు:

అంటే కేంద్రకార్యవర్గంలో పూర్తిగా భారతీయులుసభ్యులే వుంటారన్నమాట. బ్రిటిష్‌ప్రభుత్వం క్రిప్స్ సూచనలనే మార్చి ఈ విధంగా ప్రతిపాదిస్తున్నదని చెప్పవచ్చు. ఎందుచేతనంటే ఈ కొత్త ప్రతిపాదనలలో కూడా వైస్రాయి 'వీటో' అధికారం యథాప్రకారంగా వుంటుంది; ఇంతేకాక; కొత్తగా ఏర్పడే కార్యవర్గంకూడా శాసనసభ ఎడల బాధ్యతకలిగి ప్రవర్తిస్తుంది; విదేశసభ్యులకు ఆయాశాఖలను విభజించేహక్కు కూడా రాజప్రతినిధిదే.

నాయకుల విడుదల షరతుకాదు:

వేవెల్‌పథకాన్ని అమలాపరచడానికి ముందు నాయకులవిడుదలగాని, శాసనసభల ఎన్నికలుగాని షరతులు కావని తెలుస్తున్నది. కేంద్రప్రభుత్వం మారినతరువాత ఇది జరగవచ్చు. క్రిప్స్ ప్రతిపాదనలను నిరాకరించిన కాంగ్రెసు కార్యవర్గం వేవెల్ పథకంవంక చూడనైనా చూడదని బ్రిటిష్‌ప్రభుత్వానికి తెలిసిన విషయమే. భూలాభాయిగారి సూచనను భారతదేశం ఆమోదించదని కూడా తెలుసు. అందుచేత వేవెల్‌ప్లాను కాంగ్రెసులో చీలికలు కలిగించడానికి వేసిన యుక్తియుక్తమైన పథకమే. ఇది, పార్లమెంటు ఎన్నికలలో బ్రిటిష్‌వోటర్లను మభ్యపరచడానికి టోరీవర్గాలు వేస్తున్న ఎత్తేనని కొందరు వేవెల్ ప్రతిపాదనలపై వ్యాఖ్యానిస్తున్నారు.

భావిరాజ్యాంగ నిర్మాణం

క్రిప్స్ ప్రతిపాదనలకూ, వేవెల్ పథకానికీవున్న ముఖ్యభేదం ఒకటే. భారతదేశ రాజ్యాంగ భవిష్యత్తుకు సంబంధించిన సూచన ఒకటి వేవెల్ పథకంలో వున్నది. భావిరాజ్యాంగనిర్మాణానికి నిర్దిష్టమైన సూచనలు ఇందులో చేశారు.

భూలాభాయి దేశాయిగారు కాంగ్రెసు వర్కింగ్ కమిటీనుంచి ఏనాడో రాజీనామా ఇచ్చారు. కాబట్టి, కాంగ్రెసుతరఫున ప్రతిపాదనలు చేయడానికి వీరికి అధికారం ఎక్కడనుంచి వచ్చిందని ఇక్కడ ప్రశ్నిస్తున్నారు. పైగా, ఎప్పుడో పదిసంవత్సరాలనాడు అసెంబ్లీలో ఏర్పడిన కాంగ్రెసుపక్షానికి సూత్రమే కీలు నాయకులు. అందుచేత కాంగ్రెసుతరఫున ఏదన్నా పైన ఏర్పాట్లుగాని, సంబంధాలను చేసుకోడానికి వీరికి అధికారంలేదు.

వేవెల్ పథకాన్ని అమలాపరచడానికి గాని, నిరాకరించడానికి ఒక్క కాంగ్రెసు వర్కింగ్ కమిటీకి మాత్రమే హక్కువున్నదని పిల్లలు అభిప్రాయపడుతున్నారు. ఆనాడు క్రిప్స్ ప్రతిపాదనలను నిరాకరిస్తూ తీర్మానించినట్లుగా కాంగ్రెసు వర్కింగ్ సమావేశమే.

ఒక్క సుగుణం

ఏతావాతా వేవెల్ పథకంలోవున్న ఒక్క సుగుణమేమిటంటే కేంద్ర కార్యవర్గ సభ్యులను ఎన్నుకోడానికి "సెలెక్షన్ కమిటీ" ఒకటి నలుచేస్తుంది.

ఈ కమిటీలో గాంధిజీ, జిన్నా, 11 రాష్ట్రాల ప్రధానమంత్రులు, కేంద్రశాసనసభలోని ముప్ఫైరు నాయకులు, ఒక షెడ్యూల్డు జాతిప్రతినిధి, ఒకసిక్కుజాతి ప్రతినిధి వుంటారు. కేంద్రశాసనసభలోని ముప్ఫైరు నాయకులు వీరు! (1) భూలాభాయి, (2) లియాకత్ ఆలీఖాన్ (3) జెర్జీ గారలు, షెడ్యూల్డు తెగలతరఫున డాక్టర్ అంబేద్కర్ గారు, సిక్కులతరఫున మాస్టర్ తారాసింగ్ గారు వుంటారు. పదకొండు రాష్ట్రాల ప్రధానమంత్రులకేగ్గు. (1) రాజగోపాలాచారి (2) ఎం. ఎస్. ఫోక్, (3) హిదాయతుల్లా, (4) ఖాజా నాజిముద్దీన్, (5) గోవింద వల్లభపంత్, (6) శ్రీకృష్ణసిన్హా, (7) డాక్టర్ ఖాన్ సాహెబ్, (8) పండిత్ రవిశంకర్, (9) సర్ నాజిముద్దీన్, (10) సర్ సాదుల్లా, (11) బ్రజ్‌కిషోర్ మహారాజా గారలు.

(2 వ పేజీ చూడుడు)

11-వ నేషనల్ ఇండస్ట్రియల్ యెగ్జిబిషన్ (రిజిస్టర్డు)
ట్రంకురోడు, నెల్లూరు.
20—6—45 మొదలు 29—7—45 వరకు.
పరిశ్రమలు - చేతిపనులు - వినోదములు -
స్టాల్సు మితముగా వున్నవి. త్వరపడుడు.
ప్రొప్రైటరుకు ఎస్. నూరుద్దీన్, మేనేజింగు ప్రొప్రయిటరు.

హిట్లరు శవం కన్పించింది

లండను, జూన్ 6 బర్లిను నగరంలోని కొత్త ప్రభుత్వపన్ కార్యాలయము క్రింద భూగర్భ సొరంగములలో నున్న పురుగుమందు ప్రదేశంలో నల్లగా కాలిపోయి పాడైన శవం ఒకటి రష్యాను పరిశోధక బృందాన కన్పించింది. దానిని బాగా పరిశీలించి చూచారు. ఎంతోసులు వగైరా లక్షణాలను బట్టి అది హిట్లరుయొక్క శవమనిరోజు మూడుముప్పాతికముప్పీసం యాభై గాడెప్ప వచ్చువన్నారు. అక్కడ 4 శవాలు దొరికినవి. అందులో ఇరువురిది. కాని అది హిట్లరుయొక్క శవమేయని పూర్తిగా నిస్సందేహంగా ఋజువులయితేనే తప్ప అధికారరీత్యా ఆ విషయమై ప్రకటన చేయజాలమని రష్యనులన్నారు.

శవాన్నిశోధించి డాక్టరులు పరీక్షచేశారు. విషప్రయోగం చేయబడినదని బూడిదైనది. అతని డాక్టరు అతనికి విషసంబంధమైన ఇంజెక్షన్ ఇచ్చాడని అంతకు పూర్వం ఒకవార్త తెలిసింది. తదనుగుణంగా యీ శవపరీక్షలో విషప్రయోగం ఋజువైంది.

నాలుగు మిత్రరాజ్యాల సేనాపతులు నిన్న బర్లిన్‌నగరంలో జర్మను విభాగాన్నిగూర్చి సమాలోచన చేయుటకై సమావేశమైనప్పుడు పై జెప్పిన వార్త వినిపింపబడెను.

రష్యాద్వారా జపాను సంధిసూచన?

పారిస్‌రేడియో ప్రకటన

న్యూయార్కు, జూన్ 6: మిత్రరాజ్యాలకు రష్యా సంధి సూచనలను తెలుపమని జపాను వారు రష్యాను కోరారని మాస్కోలో చాలా వదంతిగా నున్నదని బర్లిను రేడియో ప్రచురించిన వార్తను అమెరికను బ్రాడ్‌కాస్టింగు కంపెనీవారు విన్నారట. జపానులోని రష్యను రాయబారి కూడా ఏదో పనిమీద మాస్కో వచ్చాడని కూడా ఆ వార్త తెలుపుకున్నది. ఈ ధృవపడనివార్త ఏ వర్గంద్వారా వచ్చిందో తెలియదు. (అ. ప్రె.)

నాయకత్రయ సభ ఈవారంలోనే!

లండను, జూన్ 6: వీటో సమస్యా పరిష్కారం నిమిత్తమై నాయకత్రయ సమావేశం వెంటనే యీ వారములోనే జరుగవలెనని కోరుచు స్టాలిను చర్చిలుకున్నూ ట్రూమనున్నూ సేనుగారి లేఖగానీ ఒక విజ్ఞాపన పంపుచుయున్నారని న్యూయార్కునుంచి వార్తలు వస్తున్నాయి.

"వీటో" సమస్యపై చర్చ వాయిదా

నాయకత్రయ సభలో తేల్చుకోవచ్చునని ఐదురాజ్యాల ప్రతినిధుల నిర్ణయం

చర్చిల్ సమాధానంకోసం ప్రిస్కో సభలో నిరీక్షణ

శాన్‌ఫ్రాన్సిస్కో, జూన్ 6: శాన్‌ఫ్రాన్సిస్కోసభ ఈనెలలోనే సమాప్తము చేయవలెనని నిశ్చయించారు. వీటో అధికారసమస్యను గూర్చి రష్యా చాలా భజ్జూపడుతున్నది. ఆ సమస్యను మాత్రము స్థాలిను, చర్చిలు, ట్రూమనుగార్లు కలిసి చర్చించి పరిష్కరించకోగలందులకై నిలిపియుంచడమైనదని నేను అయిదు పెద్దరాజ్యాల ప్రతినిధులు నిర్ణయించారు.

ప్రపంచ వ్యవస్థా నిర్మాణ ప్రణాళికను సంయుక్త రాజ్యాల సభవారు తేలుచేసారు. కాని, పెద్దరాజ్యాలవారికి ముస్తకికి యింకా అభిప్రాయ భేదాలు ఉన్నవి. కేవలము పదవరనకు సంబంధించిన వ్యత్యాసములు కావివి. శబ్దముల అన్వయముమీదనూ వ్యత్యాసములేయివి.

ఏదైనా అంతర్జాతీయ వివాదము వచ్చినప్పుడు ప్రపంచ భద్రతా మండలివారు అట్టి వివాద పరిష్కార విషయములో మానుకొని కొంత వ్యవహార సర్వజరుపవలసి ఉంటుంది. నిత్యకృత్య కార్యకలాపము అనగా దానిని గూర్చి చేయవలసిన ఆలోచనలు పరిశీలనము వగైరా విషయములో భద్రతామండలివారు కొన్ని నిర్ణయములను తీర్మానములను చేస్తూ ఉండవచ్చును. అట్టి తీర్మాన నిర్ణయములను త్రోసివేసి రద్దుచేసే అధికారము అయిదు పెద్దరాజ్యాలవారిలో ఎవ్వరికిన్నీ ఉండక్కరలేదు. యాల్టా సభలో హూలుట్టు చర్చిలు, స్టాలిను గార్లు సమావేశమైనప్పుడు వ్రాసికొన్న ఒడంబడికలోని వాక్యాలను బట్టి పైరీతిగా అన్వయించవలయున్నదని రష్యా వాదిస్తోంది. నిత్యకృత్య వ్యవహార కలాపములో మాత్రము అయిదు పెద్ద రాజ్యాలవారిలో ఎవరికిన్ని వీటో అధికారం భద్రతా మండలిలో ఉండక్కరలేదు.

"అయితే నిత్యకృత్య వ్యవహార కలాపం" అనే మాటకు అర్థం ఏమిటి? అనే విషయంలోనే సాన్‌ఫ్రాన్సిస్కోసభలో వాద ప్రతివాదములు తేల నొప్పి పట్టునట్లుగా విపరీతంగా పెరిగినవి.

వీటో సమస్యాపరిష్కారమును నాయకత్రయ సమావేశంలో ముగుసుగా సంప్రదించుకొని పరిష్కరించవలెనని సాన్‌ఫ్రాన్సిస్కో సభలో పెద్దరాజ్యాలవారు తమ అభిప్రాయాలు తెలియజేసారు. ఈ నాయకత్రయసమావేశము త్వరలోనే జరుగవచ్చు. కాని, తేదీ ఇంకా నిర్ణయం కాలేదు. స్టాలిను యీసమావేశానికి వచ్చుటకు అంగీకరించుచున్నాడని తెలియుచున్నది.

ప్రపంచ వ్యవస్థయొక్క సూత్రప్రణాళిక తాలూకు పీఠిక ఒక్కటే ఒక్క మార్పుతో సంయుక్తరాజ్యాల సభవారి కమిటీచే ఆమోదింపబడినదనియు ప్రపంచ వ్యవస్థయొక్క ప్రధాన ధర్మ సూత్రములను నిర్ణయించే అధ్యాయమునుకూడా కమిటీ ఆమోదించినదనియు నేను అధికారరీత్యా ప్రకటన చేయబడినది.

అట్లీ ఉపన్యాసానికి లిబరల్స్ హర్షం

చర్చిల్ ప్రవర్తనకు అసమ్మతి

లండన్, జూన్ 6: బ్రిటిష్ లేబరు పార్టీ హేమాహేమీలు ఇవ్వాళ మూకనోము పట్టారు. నిన్నరాత్రి అట్లీ ఎన్నికల ఉపన్యాసంమీద వారు ఎలాగూ వ్యాఖ్యానించలేక పోయారు. హేమాహేమీలు పలువురు ప్రభుత్వమంత్రులుగా ఉన్నందున నియోజకవర్గాలలో ఉపన్యసించాలి లేదా రేడియోలో ఉపన్యసించవలసిందే గాని మనోవిర్రంగా వ్యాఖ్యానాలు చేయ వీల్లేదు.

లేబర్ పక్షంవారు తమ నాయకుడు అట్లీ ఉపన్యాసానికి బులాలు ఎగరేస్తున్నారు. చర్చిల్ మద్దెల వాయించాడు. మా నాయకుడు రాజనీతి కోవిదుడుగా రాణించాడని బరుస్తున్నారు

అట్లీ నిరాడంబరంగా ఉంటాడని అనుచరులు తెరుదు విమర్శిస్తూ ఉంటారు. కాని యీసారి అందుపల్లనే నేరు వచ్చింది,

లిబరల్ పక్షాన్ని చర్చిల్ 'వంచి' నందుకు గగ్గోలై లిబరల్సు లేబర్ రాజకీయాలు హర్షించక పోయినా అట్లీ ఉపన్యాసమును హర్షిస్తున్నారు.

టోరీలు అట్లీ ఉపన్యాసానికి ముగ్ధులు కాలేదు గాని చర్చిల్ గెస్టాపోను ప్రస్తావించటం లిబరల్సును మెచటము కొందరికి హితవు గాలేదు. అంతతోనే ఊరుకున్నాడేమనే వారున్నూ లేక పోలేదు.

గడుసు చర్చిల్ ఇలా సీగ్గుమాలి పార్టీ కోలాహలంలో పడటం లేబరా? చర్చిలా? అని తటపటాయించేవారిని కూడా గట్టు పడేందుకని వాదిస్తున్నారు.

వాగ్ధోరణిలో చర్చిలుతో తూగేవాడు లేడు. అలాటప్పుడు హుందాగా పోవలసింది. మరీయింతే యిదైపోయాడేమని అన్ని పార్టీలవారూ, టోరీలు కొందరున్నూ ఇంకా ముక్కుమీద వేలు తీయలేకుండా ఉన్నారు.

వలసరాజ్యప్రజలస్వాతంత్ర్యహక్కు

మిత్రదేశాలు గౌరవించాలని సూచన

సోవియట్ పత్రికలో ప్రొఫెసర్ కొరొవిన్ వ్యాసం

లండన్, జూన్ 6: సోవియటు వైద్య పత్రికయగు రెడ్‌స్టార్‌లో పలుకుబడికల సోవియటు ప్రజాహితరక్షణ ప్రొఫెసర్ కొరొవిన్ గారు ఈ క్రిందివిధముగా వ్రాయుచున్నారు: సర్వప్రజలు పీడించు సద్ధర్మదేవుడో ఒక రూపమున అమలులో వున్నంతవరకు, కొన్ని రాజ్యములవారు, జాతులవారు యితరుల యజమానులుగా వున్నంతవరకు వివిధజాతుల మధ్య స్నేహసౌభ్రాతృత్వము, సమానత్వము, స్వయం నిర్ణయాధికారము, మానవహక్కుల యెడల, ప్రధాన స్వాతంత్ర్యముల యెడల గౌరవము వుండదని వేరుగా చెప్పనలయునా? ఈ కారణము చేత, స్వాతంత్ర్యకాముకులు జాతులవారు యితరులకు కంటె మరింత దృఢముగా ప్రపంచమునందలి అందరి ప్రజల, అన్ని ప్రాంతముల స్వాతంత్ర్యకాముకులు గౌరవింపవలెను; తమ భౌతిక, ఆధ్యాత్మిక శక్తులను అభివృద్ధిపరచుకొనుటకును, తమ యిష్టప్రకారము విధముగ రాజకీయజీవనమునకు నెరపుటకును ప్రతివారికి గలహక్కును గౌరవింపవలెను. తమకు అత్యంత వాంఛనీయమగు సమ్యగ్ధామమును శీఘ్రముగా చేరు అవకాశమును వలసరాజ్య ప్రజలతో సహాయపడుచున్న ప్రజలకు కలిగించుటకును యిప్పుడు స్వాతంత్ర్యకాముకులు జాతులవారు యేర్పరచుచున్న అంతర్జాతీయ భద్రతాసంస్థ తన పనిని పూర్తిచేసినట్లు భావింపజాలదు.

జర్మనీ విభాగం: మిత్రవివాదం

"ఆస్ట్రియావిభాగంకూడా ఇప్పుడే జరగాలి"

లండను, జూన్ 5: జర్మనీ రాజ్యములో ఏ ప్రాంతము ఏ మిత్రరాజ్యాధికారము క్రింద ఉండవలెనో (1) అమెరికా (2) ఇంగ్లండు (3) రష్యా (4) ఫ్రాన్సులు నిర్ణయించుకోవాలి. రష్యాకు లోబడి ఉండే జర్మను ప్రాంతం ఏకోటా మాండెడి పటము రష్యను వార్తాపత్రికలో నేను ప్రకటింపబడింది.

లూబెక్కునకు కొలదిమైళ్లు దూరమున ఉన్న ఒక ప్రదేశంవంటి రష్యాను ప్రాంతం ప్రారంభమవుతుంది. లూబెక్కు బ్రిటిష్ ప్రాంతములోనే యుంటుంది.

మాగ్డిబర్గున్నూ గురింగియా ప్రాంతమూ పశ్చిమాన్నా హార్జనా పశ్చిమాన్నూ రష్యను ప్రాంతంలోనే చేరియుండును. 4 మిత్రరాజ్యాల సేనాపతులున్నూ నిన్న బర్లిను నగరంలో సమావేశమై జర్మనీని 4 విభాగాలు చేసినమ్మట, వారి నిర్ణయానుసారంగా రష్యను పత్రికలో యీ విభాగ పటము ప్రకటింపబడినది.

రష్యాకు లోబడియుండే ప్రాంతంలో కొన్నిచోట్ల యింకా అమెరికను సేనలున్నూ మరికొన్నిచోట్ల బ్రిటిషు సేనలున్నూ యున్నాయి. ఇవి ఆప్రదేశాలనుంచి వెంటనే తొలగిపోవలెనని రష్యా కోరింది. అమెరికను సేనలు సాక్సోనీలోనుంచి, థురింగియాలోనుంచి 160 మైళ్ల మేరం తొలగిపోవలసియున్నవి (1) లీప్జిగ్, (2) కెమ్నిట్జు, (3) హాలీ, (4) డెస్సా, (5) పీమారు, (6) జెనా, (7) ఈ పేరా పట్టణాలనుంచి తొలగిపోవాలి. మధ్య జర్మనీలో సుమారు 60 మైళ్లమేరకు వెనుకకు మగ్గిబర్గునుంచి తొలగిపోవాలి.

బ్రిటిషువేనలు మాత్రము వీస్మారునుంచి నాలుగు కొద్దిదూరం మాత్రమే తొలగిపోవాలి. వీస్మారువద్దనే బ్రిటిషు 2 వ సైన్యం రష్యనుసైన్యాన్ని కలిసికొన్నది.

ఆస్ట్రియావిభాగం విషయంలోకూడా 4 పెద్ద రాజ్యాలవారి సైనిక ప్రతినిధులు వియన్నానగరంలో ఇప్పుడు కలిసిమాట్లాడుకొనుచున్నారు. విభాగములు చేయబడే ప్రాంతములలో అధికారం వహించే పరిపాలనాధికారులు ఇంకా ఎప్పటికి వియన్నానగరమునకు వస్తారో ఆ తేదీ నిర్ణయంకాలేదు.

సిరియా స్వాతంత్ర్య సమరం

యావద్భారతదేశం ఈ సమరాన్ని సమర్థించాలని మహాత్ముని సూచన

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

పంచగని, జూన్ 6: ఫ్రాంచి సామ్రాజ్యవాదంపై సిరియా, లెబనాన్ రాజ్యాలు సాగిస్తున్న స్వాతంత్ర్య సమరాన్నిగురించి తెలియజేయగానే మహాత్ముడు ఎంతో చకితుడైనాడు. భారతీయు లందరూ సిరియా, లెబనాన్ ప్రజల స్వాతంత్ర్య సమరాన్ని బలపరచడం అవసరమనీ, ఏ బకపక్షమో బలపరిస్తే చాలదనీ గాంధీజీ తెలియజేశాడు. సిరియా, లెబనాన్ స్వాతంత్ర్యసమస్యను అఖిలభారత జాతీయసమస్యగా పరిగణించాలని సూచించాడు.

డాక్టర్ సయ్యద్ మహమ్మద్‌గారు ఈరోజే ఇక్కడికివచ్చి గాంధిజీతో ఈ విషయమై చర్చించారు గత మహాసంగ్రామానంతరం కిలాఫత్ సమస్య వచ్చినప్పుడు భారతీయులందరూ ఐక్యకంఠంతో సాగించిన ఆందోళన ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చుకోవడ మవుతున్నది.

ఇండియాపై జపాన్ బెలూను బాంబులు

ప్రయోగావకాశం గురించి ఊహలు

లండన్, జూన్ 6: ఇండియాపై బాంబులు తీసుకుపోతోంది బెలూనులు జపాను వాళ్లు పంపుతారనే విషయం చాలా సంచలనమని బ్రిటిషు యూనివర్శిటీలలో అనుకొంటున్నారు.

గాలి వాటంగానుంటేనుండల్ల ఒక్క అమెరికా మీద వచ్చితే ఇంకోచోట కథ సంపన్నం స్యాయమా యని కూడా శంకిస్తున్నారు. అయితే అమెరికా దైనా యిదియేనో పెద్ద ప్రమాదమని బ్రిటిషువారు అనుకోవటం లేదు. ఒక్కబాంబులను కోరిన దిక్కుకు పంపవచ్చుకాని బెలూనులు అమాంతంకూడా నిగ్రహించటానికి వీల్లేదు. తారాసుత్రంలో పోయే బెలూనులు బ్రహ్మాండంగా అమెరికాపై కలిపెట్టామన్న మాటకు సూస్తాము చెప్పితే లండన్‌లోని అమెరికన్ విమానాధికారులు వేరయేమి చెప్పటంలేదు.

"ఇండియాపై జపాన్ బెలూను బాంబులు" అనే వార్తపై అమెరికా రష్యా అభిప్రాయం

న్యూయార్కు, జూన్ 6: ఇండియాపై జపాను వారు బెలూనులు పంపుతారనే విషయం చాలా సంచలనమని బ్రిటిషు యూనివర్శిటీలలో అనుకొంటున్నారు అని లండన్ వార్త ఇచ్చింది. ఈ విషయమై అమెరికా రష్యా అభిప్రాయాలు ఏమిటి? అని ప్రశ్నించగా అమెరికా రష్యాలలో ఎవరికీ ఏ సమాచారమూ తెలియదని తెలిసింది.

ఇంకా యేమీ తెలియలేదు. పశ్చిమ యూరోపు అభిప్రాయంలోను, దక్షిణ పసిఫిక్ యుద్ధంలోను సామ్రాజ్య ప్రమేయాలను సర్వకాల సర్వావస్థలలోను రక్షించుటమే బ్రిటను ఉద్దేశం. అన్నిపటాలాలు మట్టి పోయేవరకు ఏమీ తొలగిపోవు అన్న ప్రశ్నకు ఫారు నామాలో ఏర్పాటు లేదు అల్లాగా ఉండవన్నాడు.

ఆస్ట్రియా ప్రభుత్వం

మరొక ప్రశ్నకు ఇలా జవాబు నిచ్చాడు. మిత్రసేనా కూటములు ప్రారంభ నిర్బంధంకోసం జూన్ 15 న వియన్నా చేరినవి. కాని ఆస్ట్రియాకు మిత్రకమిషనును ఏర్పాటు చేయడానికి యింకా కొంత కాలం పట్టుతుంది. అని ఏర్పడగానే బ్రిటిషు విలేఖరులు వియన్నా పోవచ్చును.

రష్యా-పోలిష్ సంబంధాలు

రష్యా రాయబారి కూటమి పోలియటు న్యాయ పత్రికలో వార్సా సంగతులకు జనరల్ బోర్ కొమ్రోవ్‌స్కీకు, దక్షిణ ప్రదేశ సాహకులకు ప్రాంత వ్యాసం

పర్షియానుంచి మిత్రఖాళీ

మూడురాజ్యాల ఒడంబడికలో షరతు: కామన్సుసభలో రిచర్డ్‌లా ప్రకటన

లండన్, జూన్ 6: విదేశీకమంత్రి ఈడెన్ సుస్థిరగా ఉన్నందున విద్యామంత్రి రిచర్డ్‌లా విదేశీ వ్యవహారాలను గురించిన ప్రశ్నలకు ఇలాజవాబులు చెప్పాడు:

జపాన్‌తో యుద్ధం సమాప్తమైన ఆరు నెలలకు మిత్రపటాలాలన్నీ పర్షియా నుంచి వాపసు పంపివేయడానికి బ్రిటన్, రష్యా, పర్షియా రాజ్యాలు మూడూ చేసుకున్న ఖరారునామాలో ఏర్పాటైఉన్నది. పర్షియాకోరిక మీదైనంతమటుకు నల్లించవలసని బ్రిటిష్‌ప్రభుత్వం భావించి అమెరికా రష్యాలతో సంప్రదిస్తున్నది.

ఇంకా యేమీ తెలియలేదు. పర్షియా అభిప్రాయంలోను, దక్షిణ పర్షియాలోను సామ్రాజ్య ప్రమేయాలను సర్వకాల సర్వావస్థలలోను రక్షించుటమే బ్రిటను ఉద్దేశం. అన్నిపటాలాలు మట్టి పోయేవరకు ఏమీ తొలగిపోవు అన్న ప్రశ్నకు ఫారు నామాలో ఏర్పాటు లేదల్లాగా ఉండవన్నాడు.

బ్రిటనులో పాలిటిక్సు ప్రధాని ఉండే పోలిసు అందుకు వచ్చే వీలుంటుందా అని పెయ్యర్ కొన్ అడ్గా దానివారికి సమాధానం వచ్చింది.

జపాన్ గుడ్డు విషయంలో సమాచార శాఖలు ప్రకటిత స్థాయిలో ఉండవలసి ఉంటుందని అంటోన్ తెలియజేశాడు.

ఆస్ట్రేలియా ప్రధానులు ప్రపంచ్‌స్తుంగా అరడి పడుచుంటారు. ఇప్పుడు కొన్నారు. అందులో ఒకరు [illegible] జపానులు [illegible] ఇలా [illegible] ఇవ్వడం [illegible] ఆ తేదీ [illegible] ఆరు నాడు.

3 గురు పెద్దల సభ

స్టాలిన్ - చర్చిల్ ట్రూమన్ సమావేశం లండనులో జరపవలసినదా అన్న ప్రశ్నకు సంబంధం కాదని చర్చిల్ తరఫున రిచర్డ్‌లా ఆంటోనీ సమాధానం చెప్పాడు.

చీని అంట్లు

ప్రేమంచి కట్టిన చీని అంట్లు 4,000 అమ్మకమునకున్నవి. కావలసిన వారు వివరములకు వ్రాయుడు.

చేగిరెడ్డి నారాయణరెడ్డి,
ఎర్రనుంట్ల, సంద్యాలతాలూకా.

వెంటనే కావలెను

స్త్రీల దుస్తులను కుట్టుటలో మంచి ప్రావీణ్యము గల టెయిలర్లు, టైలర్లు కావలెను. సమర్థులైనవారి మంచి జీతి మిచ్చబడును. వివరములకు:

Bengal Tailoring House,
34, Neelakanta Mehta Street,
Thyagarayanagar, Madras

టెండరు నోటీసు

పశ్చిమగోదావరి జిల్లా బోర్డుకు 1945–46 సంవత్సరమునకు కావలసిన స్టేషనరీ సామానులకు టెండర్లు జిల్లాబోర్డు ఆఫీసులో 1945–వ సం॥ జూన్ నెల 30–వ తేదీ సాయంత్రము 4 గంటలవరకు తీసుకొనబడును. రు. 2–0–0 చెల్లించి దరఖాస్తు పెట్టుకున్నచో టెండరు ఫారములు బోర్డు ఆఫీసులో సప్లయి చేయబడును.

(Sd) G. Venkatareddy,
President

ప్రకటన

తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురం తాలూకా జగ్గంపేట ఎస్టేటులోని మల్లిసాల, ఉప్పలపాడు గ్రామముల తాలూకు అడవులలోని కలప 3 సంవత్సరములకు నరికి తీసికొనివెళ్లుటకు ది 15-6-1945 తేదీని మధ్యాహ్నం గం 3 కు కాకినాడలోగల ఎస్టేటు ఆఫీసులో వేలం పాడింపబడును. గనుక పాడవలచుకొనినవారు రు. 1000/-లు (వేయి రూపాయిలు) ధరావతు సమీపించి హాజరు కావలయును.

జగ్గంపేట ఎస్టేట్సు ఆఫీసు, మేనా - కాకినాడలపల్లి. 25-5-45. } దివాన్.

ప్రకటన

ఇందుమూలముగా అందరికి తెలియజేయునది యేమనగా గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా మోటుపల్లిగ్రామ సమీపమున సముద్రతీరమునందు యీక్రింద చూపబడిన కొలతలు గల టేకుకర్ర దొరికినది. సదరు కర్ర స్వంతదారు లెవరైనా వున్నయెడల యీ నోటీసు ప్రచురపర్చిన తేదీ నెలలలోపల నా దెబుటు హాజరై దొరికిన కర్రను నిరూపించి వస్తువును తీసుకొనవచ్చును. లేనియెడల సదరు వస్తువును వేలము వేయబడును.

కొలతలు

పొడవు	15 అడుగులు 9 అంగుళములు
చుట్టుకొలత ఒక చివర	10 అడుగులు 2 అంగుళములు
రెండవ చివర	7½ అడుగులు
మధ్య	9 అడుగులు

ఆ కర్రకు ఒక్కచివర్న రెండు రంధ్రములు గలవు.

(సం) ఎ. రామచంద్రారెడ్డి,
రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, ఒంగోలు.

ఇండియన్ గ్లోబ్

ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్
(హెడ్డాఫీసు : బొంబాయి.)

జీవితము - అగ్ని - నౌక-ప్రమాదములు వగైరా బీమా

ప్రాతినిధ్యము లేని తావులనుండి ప్రస్తుత సర్వీసు యే జన్సీలకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

బ్రాంచి ఆఫీసు :
310/11- లింగిచెట్టి వీధి, మదరాసు.
బ్రాంచి సెక్రటరి :
త్రికందాసి శివాజి.

ఇండియన్ బ్యాంకు, లిమిటెడ్.

బ్యాంకు హెడ్డాఫీసులోను, బ్రాంచీలలోను యిపుడు 3 శాతమునకు అంతకు పైన కాలమునకు గల 10,000 లు తక్కువ కాని సీజన్ డిపాజిట్లు సంవత్సరానికి 2½% వడ్డీ చొప్పున అంగీకరించబడును. ఈ కాలాలు 30-9-1945 వరకూ అమలు యుండును.

ఎన్. గోపాలయ్యరు,
కార్యదర్శి.

IBN/102

గంటల పంచాంగం

పార్థివ సం॥ వైశాఖ బ॥ త్రయోదశి
1945 సం॥ జూన్ 8 శుక్రవారం

బ॥ త్రయో ప 2-55 భర ప 9-24 వర్జ్య రా 8-37 మె 10-7 కు.

బ॥ చతుర్దశి జూన్ 9 శనివారం

శ॥ చతు ప 12-36 కృ ఉ 7-48 రో తె 6-24 వర్జ్యం రా 10-51 మె 12-21 కు అ. తర్పణం.

అంతర్వతిక

పార్థివ సం॥ వైశాఖ బ॥ త్రయోదశి శుక్రవారము

తూర్పురంగం

జపానుప్రజలు నాలుగున్నరి సంవత్సరముల యుద్ధములో విసిగిపోయినారనీ, సైనికవర్గాల ప్రాపకం పూర్తిగా తగ్గిపోయిందనీ, పారిశ్రామికులు మిత్రరాజ్యాలతో ఏదో విధంగా సంధి చేసుకొన ఆతురపడుతూ ఉన్నారనీ అసలు రష్యాద్వారా మిత్రరాజ్యాలకు సంధి ప్రతిపాదనలు చేయబడినవనీ ఆమధ్య వదంతులు ప్రబలినవి. ఇదంతా మిత్రరాజ్యాలవారి ప్రచారమే గాని, జపాను సంధి మాట తలపెట్టటమే లేదని టోకియో రేడియో ప్రకటించింది. తిరిగి నేడు రష్యాద్వారా జపాను పాలకవర్గాలు సంధి ప్రతిపాదనలు చేసినట్లు పారిస్ రేడియో ప్రకటించింది.

రెండురోజుల క్రితమే జపాన్ ప్రచారక ఉద్యోగి అమెరికా భూభాగంమీద దండయాత్ర ప్రారంభిస్తామని హెచ్చరించినాడు. ఏ రంగంలోనూ జపాను ప్రతిఘటన తగ్గలేదు. ఒకినావా యుద్ధములో అమెరికను సేనలకు విపరీతమైన నష్టం కలిగినట్లు ప్రముఖ అమెరికనుపత్రికారచయిత ప్రకటించినాడు.

బర్మారంగములోనూ ఇంచుమించు ప్రతిష్టంభన మేర్పడినది. జపాను సైనికులు కొత్తమార్గాలు అనుసరించి మిత్రసేనల చీకాకు పరిచ ప్రయత్నించుచున్నారు. బర్మాను శత్రునిశ్శేషము చేసి ఇండోచైనాపై మిత్రసేనలు పెద్ద ఎత్తున దండయాత్రను ప్రారంభించుటకు మరి కొంతకాలము పట్టవచ్చును.

చైనారంగములో కోస్తా ప్రాంతమున మాత్రము జపాను సేనలు వెనుకంజ వేసినవి. ఈ ఉపసంహారము చైనాభూభాగ రక్షణ వ్యూహములో ఒక భాగమైఉండవచ్చును. మిత్రసేనలు జపాను వశంలో ఉన్న చైనా భూభాగం మీద దిగవలెనని చాలారోజుల నుంచీ యత్నిస్తున్నవి. జపాను యుద్ధఫలితం చైనా భూభాగం మీదనే తేలవలసిఉన్నది. జపాను నడిగడ్డపై సేనల దింపి యుద్ధఫలితములను తేల్చటం అంత తేలికైనది కాదు.

జపాను సైనికులు మహా మొండిగా పోరాడుతారు. ఎచటనో యుద్ధఘట్టం ముగిసి స్వరక్షణ కార్యక్రమంలో పడితే లొండలో పాణంఉన్నంతవరకూ పోరాడి తీసుకొంటారు. యూరోప్‌పై సాగించిన విధంగా త్రివిధదండయాత్రను జపానుపై సాగించుటకు వీలు లేదు.

యోయిసనర్జీత్సు రష్టము లో జపాన్ మొదటిసారి ఊపులో జయించి అనేక దేశములను సదలుకోవలసివచ్చినది. కాని ఇంకా ప్రధానమైన దీవులు అనేకము జపాన్ అధీనములోనే ఉన్నవి. జపాన్‌దీవులకు చుట్టూఉన్న దీవులు నాక్రమించి ఇతరప్రాంతాలఉన్న జపాన్‌సైనికులకు సప్లయిలు అందకుండా చేయాలని మిత్రసేనానులు తలంపు. ఐతే వివిధదీవులలోఉన్న జపాన్ సేనలు ఇంచుమించు స్వయంసమృద్ధంగానే ఉన్నవి.

యుద్ధం ఒక పట్టాన ముగిసిపోతుందనిగానీ, జపాన్‌సంధికి తయారవుతూ ఉందనిగాని తలంచడానికేమీ దాఖలాలు లేవు. ప్రతి అంగుళము భూమినీ యుద్ధంచేసి స్వాధీనం చేసుకోవాలి. అందుకు స్థానికప్రజల సహాయసహకారములు అనవసరము.

ఫ్రెంచి - ఇండోచైనాకు ఫ్రాన్స్, బ్రిటను బర్మాకు ప్రసాదించిన "స్వాతంత్ర్యం" ఆదేశీయులు దండయాత్ర సాగించు మిత్రసేనలకు తోడ్పడ ప్రోత్సహింపగలవా? యూరప్‌లోనలెనే పసిఫిక్‌లోనూ విస్పష్టమైన విశిష్టమైన రాజకీయ విధానాన్ని అనుసరిస్తేనే శీఘ్రవిజయం లభించగలదు. లోపరహితమైన, అత్యద్భుతమైన సైనిక విధానం వల్లనే యుద్ధంలో సంపూర్ణవిజయం లభించదు.

కనుకనే బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి హారీ పాలిట్ భారతదేశానికి స్వాతంత్ర్యాన్నిచ్చివేయుట ద్వారా జపానుపై యుద్ధాన్ని త్వరగా ముగించవచ్చునన్నారు.

దభాలవారిగా నాయకుల విడుదల!

వేవెల్‌కు స్వతంత్రించే అధికారం

రాజగోపాలాచారి ప్రభృతులకు పిలుపు

లండన్, జూన్ 2: లార్డు వేవెల్ ఇండియా చేరటంతోనే కార్యవర్గ సభ్యులను సంప్రదిస్తాడు. అనంతరం 2 మాసాల సంప్రదింపులనుగూర్చి ఒక ప్రకటనచేస్తాడు. బ్రిటిషు ప్రభుత్వం బుద్ధి పూర్వకంగా మౌనముద్ర దాల్చిన విషయాలను బహిర్గతంచేస్తాడు.

ఇదివరకు చెప్పినట్లు రాజకీయఖైదీలు నందరినీ ఒకే దఫా వదలటానికి అవకాశాలూ తయారుచేసినట్లులేదు.

అతని ఇష్టంవచ్చినప్పుడు ఇష్టంవచ్చినట్లు ఖైదీలను వదలటానికి పరిపూర్ణమైన స్వేచ్ఛ నిచ్చారు. ఆ విధంగా కేంద్రప్రభుత్వంలో ప్రజాప్రతినిధులను చేర్చదలిచాడు అని గ్లోబ్ రాజకీయ విలేఖరి వ్రాస్తున్నారు.

ఎవరికి మంత్రిత్వాలు

బూలాభాయి, రాజగోపాలాచారి కార్యవర్గంలో చేరమని పిలుపుపంపబడినట్లు కనుపడుతున్నారు. ఇద్దరూ కళ్లనీళ్లు తుడుపుగానే ఉంటుంది. అయినా పరోక్షంగానైనా కాంగ్రెసు నాయకులు కేంద్రచర్చల్లో పాల్గొనేట్లు కీలు చెయ్యవచ్చు.

అధికారవర్గ సన్నిహితులు వేవెల్ రాక నృధా అయిందంటే ఒప్పుకోకుండా ఉన్నారు. "పదవుల్లోఉన్న మంత్రులతోనే మాట్లాడాడు. లోపలి మళ్లీ వగ్గిపోయి మళ్లీ వాళ్ల మాటే చెల్లవలసి ఉంటుంది" అని వారంటున్నారు.

భారత రాజకీయాలు తిరగని తాళం!

పట్టే తాళంచెవి వేవెల్ తెచ్చాడా?

లండన్, జూన్ 2: తిరగని తాళంగా ఉన్న భారత రాజకీయాలకు పట్టే తాళంచెవి ఒకటి లార్డు వేవెల్ సాధించుకపోయాడని చాలాపత్రికలు భావిస్తున్నవి. కొత్త పద్ధతులల్ల వేవెల్‌కు స్వతంత్రించే వీలు చాలా ఉంటుందని డెయిలీ హెరాల్డ్ రాజకీయ విలేఖరి వ్రాశాడు. ప్రజాపక్ష నాయకులతో కేంద్రప్రభుత్వం నిర్వర్తించే విషయమై ఆయనకు అభిప్రాయాలు ఖండితంగా ఉనవి. ఈ ప్రభుత్వం జపానుతో జోరుగా పోరు కుతుంది. ఆ పనిని విస్తరించవచ్చును.

కొత్త ప్రస్తావనతో వేవెల్ పోరున్నాడనటానికి ఆధారమున్నదని న్యూస్ క్రానికల్ రాజకీయ విశేషం పాదకుడు వ్రాశాడు. కాంగ్రెసు నాయకులను చేర్చుకోనిదే ఏప్రభుత్వానికీ ప్రాతినిధ్యం వాల్లదనిన్నీ వ్రాశాడు.

చేనేత సంఘాలు: కమ్యూనిస్టులు

బహిష్కార తీర్మానము

ఏలూరు, జూన్ 5: ఈ ఊరి చేనేత పనివార్ల సభ మొన్న సాయంత్రం బుద్ధిరాజు రాజభూషణరావుగారి అధ్యక్షతన గవరమ్మ గుడివద్ద జరిగింది. ప్రగడ కోటయ్యగారు చేనేత పరిశ్రమ స్థితిని వివరించారు. మూడుసంవత్సరాలుగా మిల్లు పోటీకి తట్టుకుంటూ ఇంకా సజీవంగా ఉంది. పనివారలు చేనూలును నేయాలి. ఈ పరిశ్రమకు గడులులేవని కమ్యూనిస్టులు వ్యతిరేకప్రచారం చేస్తున్నారు. కనుక యీ హేతువువల్లనే వారిని చేనేత సంఘాలనుంచి బహిష్కరించాలని ఉపన్యసించారు.

ఆత్మకూరి గోవిందాచార్యులు, ఆ. శంకరయ్య, గ. సంజీవయ్యశర్మగార్లు ఉపన్యసించారు.

చేనేత పారిశ్రామిక సంఘాలనుంచి కమ్యూనిస్టులను బహిష్కరించాలని అం. రా. చేనేత పారిశ్రామిక సంఘమువారు చేసిన తీర్మానమును సభవారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

కమ్యూనిస్ట్ యాగీకోర్లు

లాఠీల ప్రయోగం

ఒక విలేఖరి దగ్గులూరు (ప. గోదావరి) నుంచి 5-వ తేదీన ఇలా వ్రాస్తున్నారు: నిన్నరాత్రి 10 గంటలకు ఈఊరి అమ్మవారి గుడివద్ద చేనేత పనివారలసభ జరిగింది. 5,6 చుట్టుగ్రామాలవారు వచ్చారు. మామూలు లాంతర్లు వెలుగుచు సభ జరిగింది. పాలకొల్లు మెదర్లపాలెం చోట్లనుంచి లాంతరుతో వచ్చి ప్రజలమధ్య కూచున్న కమ్యూనిస్టులు ప్రగడ కోటయ్యగారు ఉపన్యసిస్తుండగా అల్లరి చేశారు. వలంటీర్లు సర్దబోగా లాఠీలు ప్రయోగించారు. వాసా నాగేశ్వరరావుగారికి చేతిమీద బలమైనదెబ్బ తగిలింది. అప్పటికే 11 దాటిపోయినది. ఇంకా సాగిస్తే కొట్లాట జరిగి అమాయకులు దెబ్బలు తినవలసి వచ్చునని అక్కడ కోటయ్యగారు తెలుపగా సభాధ్యక్షుడు నాటికి సభముగించారు.

ఆంధ్రరత్న జయంతి

ఆంధ్రరత్న శ్రీ దుగ్గిరాల గోపాల కృష్ణయ్యగారి 57 వ జయంత్యుత్సవములు జూన్ 13 న చేయవలసినదిగా గోష్ఠి అభ్యర్థుడు సుబ్బారావుగారు ఆంధ్ర మహాజనులకు విన్నవిస్తున్నారు.

కృష్ణా పుష్కరాలు

ముత్యాల, పేదాపాడు, ఇబ్రాంపట్నం, ఎనమలకుదురు, తోట్లవల్లూరు, పులూరు, శ్రీకాకుళం, పెదకాళ్లపల్లి యాత్రాస్థలాలలోను, బెజవాడలోను పుష్కర యాత్రికుల జనసమ్మర్దం హెచ్చుగా ఉంటుంది. కనుక సేవార్థము వలంటీర్లు కావలెనని కృష్ణాజిల్లా యువజనసంఘ ప్రధాన కార్యదర్శి తాతినేని సూర్యప్రకాశరావుగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్రీకాకుళం

సేవనల్ వార్ ఫ్రంట్ రిఫ్రెషర్ కోర్సు జూన్ 4 న కొవ్వూరు జిల్లా పరిషత్తు శ్రీ రంగారావు ప్రారంభించారు.

సహకార శిక్షణ తరగతులు

శ్రీపాద జగన్నాథరావుగారి పెత్తనాన 4 రోజుల నుంచి సహకార శిక్షణా తరగతులు నడుస్తున్నవి.

పాత పట్నం తాలూకా కొత్తూరు దగ్గరపాడు గ్రామసమీపము హార్ బెంట్ద్రవ్యాన్ని కాచేశారనే నేరానికి పట్టుకొని క్లాసు మేజిస్ట్రేటు విచారించి 6 మాసాల శిక్ష విధించారు.

పెళ్లిళ్లు

రాజా సర్వేవాయ వెంకట సూర్యనారాయణ జగపతిరాజు బహద్దరు వారి పెద్దకుమార్తె వెంకట అనంత బుచ్చి సీతయమ్మ గారికిని దంతులూరు వేంకట విజయగోపాలరాజు (చుమ్మపాల) గారి కుమారుడు వేంకట అప్పలరాజుగారికిని 2 తేదీన వివాహమైనది. వారి రెండోకుమార్తె వంకట అనంత అచ్యుతయ్యమ్మగారికిని దంతులూరు వెంకటకృష్ణంరాజు (అమనాం)గారి కుమారుడు వంకటలక్ష్మీనరసింహంరాజు గారికిని 3 న వివాహమైనది.

ఇరాను ప్రభుత్వ పతనం

లండన్, జూన్ 6 : సర్వీయా దేశంలో యున్న మిత్రసేనలను ఉపసంహరించునని మాకు అగ్రరాజ్యాలను పర్షియా ప్రభుత్వం కోరకపోతే హకీమి ప్రభుత్వం కూలవేసని లండనులోని పర్షియను అధికారవర్గాలవారు సమ్ముషన్నట్లు రాయిటరు రాజ్యాంగ విలేఖరి తెలుపుచున్నాడు. లండనులో బ్రిటిషు వర్గాలవారు కూడా యిదే ప్రకారం భావిస్తున్నారు. పర్షియాలో సలు రాజకీయపక్షాలు మిత్రసేనల ఉపసంహరణ విషయమున యీ రీతిని ఏకాభిప్రాయం ప్రదర్శించియుండరని ఎంచబడుచున్నది.

వేవెల్ సూచనల వివరం

(1 వ పేజీ తరువాయి)

"శాసనసభ్యులే కానక్కరలేదు"

వైస్రాయి కార్యవర్గానికి కొత్తగా ఎన్నుకునే సభ్యులు కేంద్రశాసనసభ్యులై వుండవలసిన పనిలేదని స్పష్టపడుతున్నది.

వేవెల్ పథకాన్ని ముందుగా ఆమోదిస్తేనేగాని ఎవరు "సెలెక్షన్ కమిటీ"లో సభ్యులుగా వుండడానికి వీల్లేదు.

కారాగార బద్ధులైవున్న కాంగ్రెసు నాయకులను ముందు విడుదలచేస్తేనే కాని, ఈ కొత్త పథకాన్నిగురించి ఆలోచించడానికి తగిన వ్యవధి ఇస్తేనే గాని, ముస్లిం లీగు గాని, ఒక్క రాజగోపాలాచారిగారు తప్ప మగత మాజీ కాంగ్రెసు ప్రధానులు "సెలెక్షన్ కమిటీ"లో పని చేయడానికి అంగీకరించరేమోనని సందేహించవలుస్తున్నది. కాంగ్రెసు నాయకుల కారాగార విముక్తి చేకూరితేనే, ఆధికార స్వీకారం నిమయమై ఆలోచించడానికి వీలవుతుందని గోవిందవల్లభ్ పంత్‌గారు, ఇతర కాంగ్రెసు ప్రముఖులు స్పష్టపరిచే వున్నారు. స్వాతంత్ర్య ప్రదానమదతుపై మాత్రమే అధికార స్వీకారం సంభవమని మహాత్ముడు సైతం ఇటీవల విశదీకరించాడు. ఇల్లాంటి యోగ్యతలేమి వేవెల్ పథకంలో లేవు. ఆనాడు క్రిప్స్ ప్రతిపాదనలను వైస్రాయి "వీటో" సమస్యవైనా, జాతీయ ప్రభుత్వస్థాపన అంశంవైనా ఏర్పడిన ఛాభిప్రాయాలవల్ల నే తోసివేయడం జరిగింది! జాతీయ ప్రభుత్వానికి వుండవలసిన ప్రధాన లక్షణాలు ఆ ప్రభుత్వం శాసనసభ ఎదల బాధ్యతకలిగి ప్రవర్తించడమే. వేవెల్ పథకంలో ఇలాంటి దేమీ లేదు.

నాయకుల విడుదల జరగకుండానే కొత్త కార్యవర్గం ఏర్పడుతుందనే అనుకుందాము. తీరా, కాంగ్రెసునాయకులు విడుదలైనతర్వాత, వారు ఈ పథకాన్ని తోసి రాజంటే పరిస్థితి ఎలా మారుతుందన్నది ప్రశ్న.

శాసనసభలకు ఉత్తరోత్తరా జరిగే ఎన్నికలలో హిందువులకు, ముస్లిములకు సమానస్థానాలు వుండాలనే అంశానికి కూల్యం ఏర్పడితే ఏమిటిచేయడం? ఈ ప్రశ్నలకు సమాధానాలు దొరకడంలేదు.

జిన్నాకు విజయమే!

మొత్తం మీద ముస్లింలీగుదృష్టిలో చూస్తే ఈ ప్లాను జిన్నా రాజనీతిజ్ఞతకు విజయమనే చెప్పవలసి వుంటుంది. ప్రస్తుత రాజ్యాంగంకింద కేంద్రప్రభుత్వాన్ని ఏ విధంగా పునర్నిర్మించినప్పటికీ, అందులో ముస్లిములకు హిందువులతో సమాన ప్రాతినిధ్యం వుండాలని జిన్నా మరొక పెడతూవచ్చాడు. ఇందులో ఆ మరకు నెరవేరింది.

కేంద్రప్రభుత్వంలో మార్పుతోపాటు 9 రాష్ట్రాలలో తిరిగి రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వాలను, హిందువులకు ముస్లిములకు సమానప్రాతినిధ్యంతో మిశ్రమమంత్రివర్గాలను స్థాపించవలసిన అగత్యం కూడా ఏర్పడుతుంది.

పంజాబు పరిహద్దురాష్ట్రాలలో ముస్లిం లీగుప్రభుత్వాలు ఏర్పడాలన్న మాట.

వేవెల్ తెచ్చిన ఈ కొత్తపథకంలో హిందూమహాసభకు, ఇండియన్ క్రిస్టియనులకు, ఆంగ్లో-ఇండియనులకు బ్రిటిషు వాణిజ్యవర్గాలకు స్థానంలేదని స్పష్టపడుతున్నది.

షెడ్యూల్డ్ తెగలకు, నిమ్నజాతివారికి సమానప్రాతినిధ్యం ఇవ్వడం ఈపథకంలో గమనార్హమైన విషయం. షెడ్యూల్డ్ తెగలకు ప్రత్యేక స్థానం ఇవ్వడానికి జిన్నా అంగీకరిస్తాడో, అంగీకరించడో తెలియదు. కేంద్రకార్యవర్గాన్ని విభిన్న రాజకీయపక్షాల బలాలనుబట్టి గాక తెగల ప్రాధాన్యాన్నిబట్టి జరుపుకున్న దన్న మాట!

"సెలెక్షన్ కమిటీ" సభ్యులను వారి రాజకీయ పక్షాలనుబట్టి కాకుండా, ప్రాతినిధ్య స్థానాలనుబట్టి రాజప్రతినిధి నామినేట్ చేస్తాడు. కాంగ్రెసేతర హిందువులను, ముస్లింలీగుకు చెందని ముహమ్మదీయులను ఇందులో చేర్చడంవల్లనే ఈ విషయం బోధపడుతున్నది. ఇటు, కాంగ్రెసును, అటు లీగును అప్రధానంగాఎంచి పక్కకు తోసివేయడానికి ఇదొక ఎత్తులా కనిపిస్తోంది.

గత సంవత్సరం అమెరికాలో ఎన్నికల సందర్భాన్ని పురస్కరించుకొని విలియం విలిస్ ఉత్తరాలను ప్రకటించినట్లే, బ్రిటిషువర్గాలు తమ పార్లమెంటు ఎన్నికల సందర్భంలో ఈ పథకం ద్వారా ఎత్తువేస్తున్నారని కొందరి అభిప్రాయం. భారతసమస్య విషయంలో అమెరికన్ ప్రజలను నోరుమెదపకుండా చేయడానికి 1942 లో క్రిప్స్‌ప్రతిపాదనలు సంప్రదిస్తే, బ్రిటిష్ వోటర్లను మధ్యపరచడానికి ఈ వేవెల్ పథకం ద్వారా బ్రిటిష్ ప్రభుత్వం ఎత్తువేస్తున్నదని కూడా ఇక్కడి అభిప్రాయపడుతున్నారు. ఇంగ్లండులో ఇది ఏమాత్రం ఫలించేదీ అనుమానాస్పదమైన విషయం.

బ్రిటనులో కార్మికపక్షం ఈపథకాన్ని చీల్చిచెండాడుతుంది.

భారతదేశంలో ఈపథకాన్ని అంగీకరించడానికి కాంగ్రెసు సిద్ధపడుతుందన్నది గాంధిజీ నైతికపై ఆధారపడివుంటుంది.

ధూలాభాయి దేశాయిగారు గతనెలలో ఢిల్లీ నుంచి వచ్చివేసిన తర్వాత గాంధిజీని కలుసుకోలేదు. వేవెల్ ప్లాను కాంగ్రెసులో చీలిక కలిగించవచ్చు. "స్వరాజ్యపార్టీ" ఏర్పడినప్పుడు నాటి పరిస్థితి తిరిగి ఏర్పడడానికి ఇది అంకురార్పణ కాకపోదు. ఏది ఎల్లప్పుడైనా ప్రధానసంఘటనలు జరగుతవన్నమాటే.

మిలిటరీ గెజెట్ ప్రకటన

(యునైటెడ్ ప్రెస్)

లాహోర్, జూన్ 6: విభిన్న పక్షాల కలయికతో భారతదేశంలో జాతీయప్రభుత్వ స్థాపన సూచనను వైస్రాయి వేవెల్ బ్రిటిషు ప్రభుత్వంచేత ఒప్పించినట్లు "సివిల్ మిలిటరీ గెజట్" ఢిల్లీ విలేఖరి వ్రాస్తున్నాడు. ఈ కొత్త ప్రభుత్వంలో ఐదుగురు కాంగ్రెసు సభ్యులు, ఐదుగురు ముస్లిం లీగు సభ్యులు, ఒక సిక్కు, ఒక షెడ్యూల్డ్ జాతి సభ్యుడు వుంటారని తెలుస్తున్నది. సేనాధిపతికూడా ఇందులో సభ్యుడుగా వుంటాడు.

ఈప్రతిపాదనలు అందరి అంగీకారాన్ని పొందేటట్లు చేయడానికి వైస్రాయి ఢిల్లీలో రాజకీయ సమావేశం జరపుతాడు. గాంధిజిన్నాలకు, 11 మంది ప్రధానులకు ఆహ్వానాలు పంపుతారు. ఈ సమావేశాన ప్రభుత్వ ప్రకటన వెలువడుతుంది. ఈ సభలోనే నాయకుల విడుదలనుగురించి చర్చిస్తారు.

ప్రతిపాదనల ప్రథమ పరిశీలన సమాప్తం

జూన్ 19 వ తేదీన తిరిగి సమాలోచన

(అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్)

న్యూఢిల్లీ, జూన్ 6: వేవెల్ పథకప్రణాళిక పరిశీలన పూర్తిఅయిందనే చెప్పవచ్చు. వైస్రాయి కార్యవర్గ సభ్యులు కొందరు ఈరాత్రే ప్రయాణమై పోయినారు. ఈపథక పరిశీలనలో సంతరించిన జూన్ 19 వ తేదీ ప్రాంతంలో ప్రారంభమవుతుంది. కొత్త కార్యవర్గ సభ్యులను ఎన్నుకోడానికి ఏర్పాటైన "ఎడ్‌హాక్" కమిటీ ఆతేదీ ప్రాంతంలోనే సమావేశం కావచ్చు.

ఈ కమిటీలో పనిచేయడానికి మహాత్మా గాంధీనీ, జిన్నానూ, 11 రాష్ట్రాల ప్రధానులనూ, కేంద్ర శాసనసభలోని పక్షాల నాయకులనూ ఆహ్వానిస్తారు.

కమిటీ సమావేశం జరగక పూర్వమే జూన్ 12 నగాని, 13-వ తేదీనగాని వేవెల్ ప్రతిపాదనలు ప్రకటిస్తారు. వివిధ రాజకీయపక్షాల నాయకులు వాటిపై తమ అభిప్రాయాలను ప్రకటించడానికి వీలవుతుంది. "ఎడ్‌హాక్" కమిటీలో పనిచేయవలసిందని వచ్చే ఆహ్వానాల ఎడ వారి వైఖరికూడా వ్యక్తమవుతుంది. కొత్త ప్రభుత్వ సభ్యులను ఎన్నుకోవడం మాత్రమే ఈ కమిటీ కర్తవ్యం. ప్రతిపాదనల బాగోగులతో వారికి పనిలేదు. కమిటీలో పనిచేయడానికి ఒప్పుకున్నారంటే ప్రతిపాదనలను అంగీకరించినట్లే భావించవచ్చును.

ఈ ప్రతిపాదనలలో హిందువులకు, ముస్లిములకు సమాన ప్రాతినిధ్యం (ఒక్కొక్కరికీ 5 స్థానాలు) వుంటుందని తెలుస్తున్నది. కొత్త ప్రభుత్వం ప్రస్తుత రాజ్యాంగానికి లోబడి పనిచేస్తుంది.

చైనాసేనలకు గొప్ప విజయాలు

లిచో చైనా వశమైందా?

యుంకింగ్ జూన్ 6 : వాన్సింగ్ తూర్పులో పశ్చిమ నదిమీద గల మాంగ్షాన్ చైనాసేనలవశమగుటయు నానింగు లిచో రోడ్లలో పైపింగ్ ప్రాంతాన శత్రుశేషమును నిర్మూలనము యిచ్చిన పలచైనా వారు సాధించగల్గిన గొప్ప విజయాలని రాయిటరు ప్రత్యేక విలేఖరి గ్రాహబార్ గారు తెలుపుకున్నారు. ఈ విజయాలతోపాటు క్వాంగ్సీ రాష్ట్రాలిచో అనే జపాను వారి ప్రధాన సైనిక స్థావరంకూడా చైనా స్వాధీనమైనట్లు రూఢికాని వార్తలు తెలిసినవని అట్టిది అమెరికన్ దళాల ప్రధాన కార్యాలయ ప్రకటనవల్ల స్పష్టపడుతోంది.

జపానుసేనలు నానింగ్-లిచో రోడ్డు వీరుగా యిరువైపులగా ఉపసంహరిస్తున్నారనీ సంయుక్త మిత్రరాజ్యాలయ ప్రకటన స్పష్టపడుతోంది. అయితే లిచోపై 40 మైళ్లు వాయవ్యములో ఉషాన్ ప్రాంతాన శత్రువు పన్నిన స్థావరాలను గట్టిగా పట్టుకొని యున్నామనికూడా ఆ ప్రకటన తెలుపుచున్నది.

బర్మాలో మిత్రసేనల పురోభివృద్ధి

పహరాదళాల సంఘర్షణలు

క్యాండి, జూన్ 6: బర్మారంగంలో యిపుడు విశేషంగా పహరాదళాల సంఘర్షణలు చెదరిపోయిన శత్రుసేనలతో అక్కడక్కడ కొన్ని ఛిద్ర పోరాటాలూ మాత్రమే సాగుచున్నవని ఒక పత్రికా ప్రకటన తెలుపుచున్నది. పెగీకి వాయవ్యంలో శత్రువు మన పహరాదళాల సంచలనము శీఘ్రంగా తెలుసుకో గలుగుతున్నాడు.

భారతీయ సైనికులు టంగూ మాల్చి రోడులో 17½ మైళ్లు ముందునడిచి 17 మైళ్లు 7 ఫర్లాంసులవద్ద శత్రువుతో పోరాడుచున్నారు. గత 24 గంటలలో భారతీయ సైనికులు యిక్కడ అరమైలుదూరం పురోగమించారు. మిత్రబలాలవలయములో చిక్కుకొనిపోయి అక్కడక్కడే చెదరిపోయియుండే శత్రుసైనికులు షాన్‌కొండలు సరూపులోకి తప్పించుకొనిపోవటానికి ప్రయత్నిస్తున్నారు. అట్టి రెండు బలమైన ప్రయత్నములలో 150 శత్రుసైనికులు పెగూకు 14 మైళ్లు యీశాన్యమున గల కోక్షిట్వావద్ద 14 వ సేన రక్షణబలవలయంలో నిన్నరాత్రి చొచ్చుకొనిపోవచ్చారు. కాని మిత్రసైనికులు వారిని తరుగగొట్టినారు. ఈసంఘర్షణలో 35 శత్రుసైనికులు నష్టపడిరి.

కాలాకు 2 మైళ్లు ఉత్తరాన బ్రిటిష్ సేనలుజపాన్ మరఫిరంగులనెదుర్కొన్నవి.

